# విషయసూచి


| గ్రంథనామము | పుట |
|---|---|
| 1 వేంకటాచలవిహారశతకము | |
| 2 వేంకటరమణశతకము | 47 |
| 3 వేంకటేశ్వరశతకము | 70 |
| 4 వేంకటాచలధామతారావళి | 87 |
| 5 పంకజాతభవాండేశశతకము | 92 |
| 6 వేంకటశైలనాయకశతకము | 106 |
| 7 వేంకటేశ్వరపంచకము | 109 |
| 8 వేంకటాచలేశశతకము | 113 |
| 9 వేంకటాచలపతిశతకము | 116 |
| 10 మేల్నాటి వేంకటేశశతకము | 118 |
| 11 వేంకటనగాధ్యక్షశతకము | 121 |
| 12 వేంకటశైలనాయకశతకము | 122 |
| 13 శ్రీవేంకటేశ్వరకళ్యాణము | 125 |
| 14 అలమేల్మంగాస్తవము | 131 |
| 15 ప్రసన్నవేంకటేశ్వరమంజరి | 133 |
| 16 శ్రీవేంకటేశ్వరపంచచామరములు | 144 |
| 17 వేంకటేశ్వరఖండకము | 151 |
| 18 వేంకటేశ్వరదండకము | 156 |
| 19 శ్రీరమాపరిణయము | 159 |

42 క॥ ఖరపుచ్ఛాక్షేపహత
స్ఫురదాగమనిగమపుంజ సోమకపాట
చ్చర తళుక్కుబెళుక్కు తోల్కాడి
విరళపురుఝషవేషభరణ ! వెంకటరమణా ॥

43 సీ॥ నిష్ఠుర విపులకఠోర సు
పృష్ఠోపరిభాగనిభృత భూభృచ్ఛ్రేష్ఠా
కష్టము నన్ బ్రోవఁగమద
భీష్టప్రదకమఠ నిపుణ వేంకటరమణా ॥

44 సీ॥ హాటకనేత్రాసురగిరి
పాటన పటుపవిసమాన పాండురదంష్ట్రో
చ్చాటిత భూమికిటీ నా
పేటునఁగాచికొనుము ఘృణ ! వేంకటరమణా ॥

45 క॥ దుడదుడ డింభకుఁ బ్రోవను
బెడిదపుఁగంభముఁ బగిల్చి భీకర గతిచే
కడువెడలిన నరసింహుఁడ
విడువక నన్ బ్రోవుసుగుణ ! వేంకటరమణా! ॥

46 క॥ బలిబలసంపన్నత కవి
చెలిమిని బొలియింప నిచ్ఛఁజెంది సునిష్ఠన్
ఇలఁజిట్టెడుబాపఁడవై
వెలసిన భిక్షానుచరణ వేంకటరమణా! ॥

47 క॥ ఆదరమున జమదగ్నికి
మోదమొసగఁబుట్టి బహుళభుజదండముపై
నూదినచటులకుఠార వి
భేదిత భూభార భరణ వేంకటరమణా! ॥

